## చట్టం సాహితీ లోకం

95814 19999



### కనులు రుధిర బాష్పాలు చిందిస్తున్నాయి

అందమైన పూదోట లో లేలేత గులాబీలు
మల్లె మొగ్గలు జాజి సంపెంగ పువ్వులు
సన్న జాజు మల్లెలు రంగుల పూల మొక్కలు
తీగరాగాలు తీస్తూ కూనిరాగాలు పాడసాగెను

లేలేత చక్కెర మధువు కొరకు ,
తేనేటీగలు చక్కెర్లు కొడుతూ
చక్కదనాల ముద్దుగుమ్మలు
సయ్యాట లాడసాగెను

పున్నమి వెన్నెల కిరణాల నడుమ
అందమైన సీతాకోకచిలుకలు
రెక్కల విప్పారి రివ్వున
రెపరెపలాడుతూ ఎగురుతున్నాయి

సంతోషాలు సౌభాగ్యాలు హరివిల్లుతో
ఇంద్రధనస్సుల సోయా కన్నులు
వయ్యారాల తో నయగారాలతో
వైభవపేతంగా విరాజిల్లుతోంది పూదోట..

గులాబీల అందచందాలు
మల్లె మొగ్గలు పరిమళాలు
సంపెంగ పూల సోయగాలతో
తోటమాలి ఒళ్ళంతా తుళ్ళింతలాయో...

ఏ పాపిష్టి కన్నులు మీద పడ్డాయో ,
ఏ దిష్టి తగిలిందేమో
ఏమి జరిగిందో ఏమోకాని
పచ్చని పూదోట మొగము పాలిపోతుంది

ఎటుచూసినా ఏముంది పూదోట లో
పరిమళాలు వెదజల్లే మల్లెలు
పరిచయం లేనట్టే నటిస్తున్నాయి
ప్రాణానికి ప్రాణమైన పూదోట వాడిపోతున్నది

తోటమాలి సుకుమార మనోహర రూపం
శ్మశాన వైరాగ్య నిర్వేదంతో చేష్టలుడి చూడసాగే
లేత గులాబీల రేఖలను గాంచి, తోటమాలి
కనులు రుధిర బాష్పాలు చిందిస్తున్నాయి...!

రచన:- వేనాప
జి.ప.ఉ.పా.గుడిబండ
కోదాడ 98484 32533

## చట్టం సాహితీ లోకం

95814 19999

### ప్రేమలేఖలే... ప్రేమపావురాలు...

ప్రియా ఓ ప్రియా...మంచుతో
మంటలను ఆర్పవచ్చు...
కానీ కఠినమైన మాయమాటలతో
ప్రేమ మంటలను ఆర్పలేము

అందుకే...
ఈ ధరణిపై భానుడు
ప్రకాశించినంతకాలం
నా ప్రేమ ఎల్లప్పుడు
నీ హృదయాకాశంలో
వెలుగు కిరణమై
ప్రకాశిస్తూనే ఉంటుంది
ఒక జీవనదిలా
ప్రవహిస్తూనే ఉంటుంది
ఒక జలపాతంలా
దూకుతూనే ఉంటుంది...

మన ఏడడుగులనడుగు
చెబుతాయి మన బంధం
కనువిందు చేసే
ఏడురంగుల ఇంద్రధనుస్సని...

మన మూడు
ముళ్ళనడుగు చెబుతాయి
నా కళ్ళలో నిత్యం నీ రూపమే
ఆరని దీపమై వెలుగుతుందని...

నిదుర రాక నీకై ఎదురుచూసే
నా కనురెప్పలనడుగు చెబుతాయి
నీ రాక నాకు ఒక నవవసంతమని...

నాతల దిండు నడుగు చెబుతుంది
కలలో కనిపించి కవ్వించే నీ రూపాన్ని
ఎన్నిసార్లు గట్టిగా కౌగలించుకున్నానో...

గుప్పెడంత నా
గుండెనడుగు చెబుతుంది
అది ఏనాడో లబ్ డబ్ అనడం మానేసి
ఐ లవ్ యూ ఐ లవ్ యూ అంటోందని...

ఒక్కసారి నాచేతిలో
చెయ్యేసి చూడు ఒక్కసారి నన్ను
నీ బిగి కౌగిలిలో బంధించి చూడు...
ఒక్కసారి నా ఒడిలోకి వాలిచూడు..
ఒక్కసారి నా కళ్ళలోకి కళ్ళుపెట్టి చూడు...

ఆ స్వర్గమే దివి నుండి భువికి
దిగివస్తుంది నీకు సొంతమౌతుంది ఇక
మన మదినిండా వ్రాయని ప్రేమలేఖలే...
పడక గదినిండా ఎగిరేది ప్రేమపావురాళ్ళే...

ప్రియా ఓ ప్రియా...
పెళ్ళినాటి నా ప్రమాణం గుర్తుచేస్తున్నా
నీకెప్పుడూ నేను ఒక నిత్యసంతోషాన్నే
కానీ నీకెన్నడూ ఒక సమస్యను కానని.

రచన:
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం

95814 19999

### బాలకార్మికులు :



బాల్యమొక బంధీఖాన వారిది
అవనిలోఅక్కునచేర్చు వారుకరువైన వారు
ఇలలోబతుకుభారమైనవారు.
వీధిలో విసిరివేయపడ్డవారు
కన్నవారు ఎవరో తెలియనివారు

అధః పాతాళమునకు తోయపడ్డవారు.
బహుముఖ ప్రజ్ఞావంతులు వారు
ఆకలి దప్పులకు దూరమైన వారు
బాల్యంతో బలిపీటమెక్కి నారు
విధి చేత వెలివేయబడ్డవారు.

వెటకారాలు చీదరింపులే వారికి వరం
సమాజా న సర్దుబాటుకు ఆనవానం
పనిఏదైనాచిరుఆశతో చేసే టోళ్లు
ఆదరిస్తే ఆకాశ అంచులు తాకే టోల్లు
సదువు సంధ్యలలో ఆటపాట ల లో మేటి ఐనోళ్లు

అమ్మ ప్రేమ కరువై అనాదలుగా మిగిలినా,
పిడికెడు మెతుకులకోసం ఆరాటపడువారు
ఆదరిస్తే అణువణువూ భరతజాతి ప్రేమ నిండినోల్లు.
బాలకార్మికులుకొందరికి కట్టుబానిసలువారు
నింగి,నీటి లోను అన్నింటా మేధస్సుతో ముందుంటారు.

సరిగా వినియోగిస్తే సమాజ హితవు కోరుతారు.
సంఘద్రోహుల చేతిలో పడి సమిధలవుతున్నారు
నేటి బాలలే రేపటిపౌరులన్న సూక్తినిజం చేయగలరు
ప్రోత్సహిస్తేమట్టిలో మాణిక్యంలా మెరవగలరు.
సమాజ ప్రగతిలో ముందడుగు వేయగలరు
మట్టిలో మాణిక్యాలయినా
బాల్య మొకబంధ మెరుగని బంధీఖాన వారిది

డాక్టర్ కవికోకిల కొఠారి వెంకటరత్నం.
కవి, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయులు
వి. కోట. చిత్తూరు జిల్లా.
9000160823

## చట్టం సాహితీ లోకం

95814 19999

### నీ గమ్యం



ఎదిగే వాడికి ప్రతినిత్యం
రగిలే గుణం ఉండాలి
ఎదిగిన వాడికి అనుక్షణం
ఒదిగే లక్షణం ఉండాలి.

గడిచిపోయిన సమయాన్ని
ఎలాగో తిరిగి తీసుకురాలేవు
ముందుగా జరగబోయేదాన్ని
నువ్వు అస్సలు మార్చలేవు
ఇప్పుడు ఉన్న సమయాన్ని
ఎలా ఉపయోగించుకుంటావ్
అనేది ఇప్పుడు నీముందున్న ప్రశ్న?

ఆరోగ్యకరమైన ఆలోచనలను
చక్కగా ఇతరులతో పంచుకో
ఎదుటి వారి మాటలకు కూడా
విలువనివ్వడం అలవరుచుకో

అప్పుడే... నువ్వు జీవితంలో
ఉన్నత స్థానానికి చేరుకోగలవు.

రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
సెల్ : 9866179385

## చట్టం సాహితీ లోకం

95814 19999



### అష్టైశ్వర్యాలు కాబోవు కష్టం.

కష్టపు చేసిన వాడికి కాబోవు, అష్టైశ్వర్యములు అసాధ్యము.
ధన ధాన్య వస్తు వాహన, భార్యా సంతాన ,బంధు, దాసీ జన సమేతము.
ధనము చేకూరినంతమాత్రాన రాబోవు ,ఎవరికీ అష్టైశ్వర్యములు.
ఇంటిలోన ఇల్లాలు ,పిల్లలు, మనశ్శాంతి ఉన్నప్పుడే ఐశ్వర్యవంతులు.
సంపాదించిన దానితోడ ఉండవలె, జీవితాలు సంతృప్తి గాను.
చుట్టుపక్కల వారితో, కుటుంబ సభ్యులతో మెలగవలె అనురాగపు తోడ.
మానవసంబంధాలకు ఈయవలె, ప్రాముఖ్యత. తెంచుకోరాదు చిన్న విషయాలకు.
రాజుల కాలమున వారు పాలించినది మాత్రమే అవుతుంది ,వారి రాజ్యము.
నేడు నీ యశస్సు ఎంతవరకు వ్యాపించినదో, అది అంతయు నీ రాజ్యము.
నీ మంచితనము పరిమళాలు ఎంతవరకు గుబాళిస్తాయో, అది నీ రాజ్యము.
కూడు గుడ్డ , నీడ అవసరాలకు తప్పనిసరి అవుతుంది ధనము.
ధనమే అన్నిటికి మూలం. కానీ ధనముతో మాత్రమే కాదు జీవితం సంపూర్ణము.
ఇంటికి నిజమైన సిరిసంపదలు ఇల్లాలు.బాధ్యతల నిర్వహణతో ఇంటికి దీపము.
ప్రయోజకులైన సంతానముతో జీవితానికి నిజమైన సంపూర్ణత, ఆనందము.
క్లిష్ట పరిస్థితులను అధిగమించగల ధైర్యము, నీ వెంట ఉండే నిజమైన ఐశ్వర్యము.
గెలుపు ఓటములకు కృంగిపోకుండా ,ముందుకు సాగే వారే అసలైన ఐశ్వర్యవంతుడు.
ఎవరూ దొంగిలించలేని ,నాశనం చేయలేని విద్య, జ్ఞానము నిజ ఐశ్వర్యము.
రాజు తన కొలువులో మాత్రమే దక్కించుకోగలడు కాసింత గౌరవము.
విద్వాంసుడు తన జ్ఞానముతో విశ్వమంతా దక్కించుకోగలరు, గౌరవము.
పెద్దలపట్ల వినయము ,విధేయత ఐశ్వర్యమునకు తెచ్చి పెట్టగలవు సార్థకత.
నలుగురులోని ప్రవర్తన, వినయముగా వినడము, మంచి లక్షణాలతో సంపూర్ణము నీ చరిత.

రచన:ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా

## చట్టం సాహితీ లోకం

95814 19999

### మానవత్వ పరిమళాలు ఎక్కడ?



మనుషులు నిత్యం ఎదుగుతున్నారు
కానీ మనసులు మాత్రం కాదు
భవనాలు ఎత్తు పెరుగుతున్నాయి
హృదయాలు మాత్రం భూగర్భంలో ఉన్నాయి!

చేతుల్లో శక్తి, కళ్లలో వేగం ఉంది
కానీ పక్కనే పడిపోయిన మనిషిని
చూడటానికి సమయమే లేదు
ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టేదే లేదు!

“నాది--నీది” అనే లెక్కల్లో పడి
“మనది” అనే మాట అస్తమించింది!
విజయమే లక్ష్యమై సాగిపోయే
మనిషికి విలువలే భారమయ్యాయి!

మతం అనేది బోధించాల్సింది... ప్రేమ!
కాని మనుషుల మధ్య మంటలు పెడుతోంది!
కులం మనిషి గుర్తింపుకై పుట్టింది
కానీ నేడది మనిషిని ముక్కలుగా చేసింది!

అడవిలో మృగాలు ఎన్ని ఉన్నా...
తమ స్వభావాన్ని అవి మార్చుకోలేదు!

కాని మనిషి మాత్రం మానవత్వాన్ని
మార్గమధ్యంలో ఎక్కడో వదిలేసి వచ్చాడు!

ఇంకా ఒక చిన్న వెలుగు మిగిలే ఉంది
మనిషి తిరిగి మనిషిగా మారతాడా?
మానవత్వం తిరిగి పరిమళిస్తుందా?
అనే ప్రశ్న నన్ను వేధిస్తూనే ఉంది!
ఇప్పటికీ..!!

E.V.V.S. వర ప్రసాద్,
కవి, తెలుగు ఉపాధ్యాయుడు,
ఊరు : తుని., జిల్లా : కాకినాడ
కలం పేరు : వరశ్రీ

## చట్టం సాహితీ లోకం

95814 19999

### భరతమాత కన్నీరు తుడుద్దాం



కన్నబిడ్డల కోసం భరతమాత
కారుస్తుంది కన్నీళ్లు
ముష్కరుల దాడులతో పారుతున్నాయి
రక్తపుటేరులు మతం మత్తులో చేస్తున్నారు ఈ దుష్కర్మలు
మానవత్వం మరచి సాగిస్తున్న మారణకాండలు
మృగాల కన్నా హీనంగా చేస్తున్న వీరి చేతలు
పైశాచిక ఆనందం దాటుతుంది ఆకాశపు హద్దులు
మన సంస్కృతిని సాంప్రదాయాన్ని నాశనం చేయాలన్న తలంపులు
చాప కింద నీరులా వ్యాపిస్తోంది
మతమార్పిడులు
మృగ్యమైపోతున్నాయి మానవ సంబంధాలు
ప్రతిక్షణం మన మీద దాడి చేయాలని చూస్తున్నారు రక్కసి మూకలు
అనుక్షణం సరిహద్దులో కాపలా కాస్తున్నారు మన భద్రతా దళాలు
వాళ్లే మనకు గట్టి రక్షణ కవచాలు
మన ప్రతిష్టతను దెబ్బతీయాలని చూసే ఉగ్రవాదులు
దేశంలోనూ మన వాళ్ళ మధ్య పెడుతున్నారు అంతర్గత కలహాలు
ఎక్కడికక్కడ నిఘా పెడుతూ మనకు అండగా ఉంటున్నారు రక్షకభటులు
రాజకీయ వ్యవస్థ ఎంతగా దిగజారినా అక్కడక్కడా ఉన్నారు మంచివాళ్లు
వాళ్ల వల్లనే ఈ రోజు మనకు లభిస్తున్నాయి సుఖశాంతులు
మనలోని ఐక్యతను చాటుతూ ఎగురవేద్దాం
మువ్వన్నెల జెండాలు
రూపుమాపి నడుద్దాం కులమత వైషమ్యాలు
భారతీయ పౌరునిగా పాటిద్దాం
మన దేశ నియమాలు

పేరు:- రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం

95814 19999

### గెలుపైనా ఓటమైనా విజయమే..!

ప్రత్యక్ష యుద్ధంలో
జీవన సమరంలో
అలుపెరుగక పోరు చేస్తూ
మార్పుకై ప్రయత్నం చేస్తూ
మంచి కోసం పాటుపడుతూ
గెలిచినా
ఓడినా
ఏ దారి అయినా విజయమే.!
గెలిచి పొంగిపోకు
ఇది అవకాశం
బాధ్యతగా ఉండాలి
కర్తవ్యం నిర్వహించాలి
సేవ చెయ్యాలి
మన్ననలు పొందాలి.
ఓడానని బాధపడకు
కేవలం అడుగు వెనకకు పడింది అంతే
నూతన ఉత్సాహంతో
మంచి సూచనలతో
విలువైన ఓపికతో
పోరాట పటిమతో
రేపటి ఉషోదయంకై ఎదురు చూడాలి
చీకట్లు చీల్చుకొని ముందుకుసాగాలి.
రేపటి గెలుపుకై
అందరితో కలిసి సాగాలి
ఆశయ సాధనకు కదలాలి.

డా.యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.



